# చేత వెన్నముద్ద



- ఓలేటి శ్రీనివాస భాను

అదో ఆశ్రమం. వాకిట్లో యోగీశ్వరుడు. ఆయన చుట్టూ వివిధ రాజ్యాల నుంచి వచ్చిన విజ్ఞానఖనులు. వాళ్లడిగిన సందేహాలకు యోగీశ్వరుడు కళ్లు మూసుకునే సమాధానాలు చెబుతున్నాడు. మేధావుల ప్రశ్నలు ఎంత కఠినంగా ఉన్నాయో, యోగీశ్వరుడి సమాధానాలు అంత తేలిగ్గా ఉన్నాయి. కారణం అవన్నీ చిట్టిపొట్టి కథలు... చిరు చమత్కారాలు.. కొస మెరుపులు. బుద్ధిజీవులు మొహాలు చూసుకున్నారు. ''ఏమను కొంటున్నా డీయన? మనస్థాయి తెలీదా? మనల్ని చిన్నపిల్లలుగా జమకట్టి కథలూ కాకరకాయలూ చెబుతున్నాడేమిటి.'' అనుకున్నారంతా. కళ్లు తెరవ కుండానే వారి మొహాల్ని చదివాడు యోగీశ్వరుడు. ''ప్రియమిత్రులారా! మీరంతా సత్యాన్వేషకులు. సత్యాన్ని చూపించేదారులు చాలా ఉన్నాయి. అవి సుదీర్ఘమైనవి. ఎన్ని మజిలీలు వేసినా గమ్యం చేరడం బహు దుర్లభం. కానీ మనిషికీ అంతిమ సత్యానికీ మధ్య సరళ రేఖ లాంటి దగ్గరతోవ ఒక టుంది. దానిపేరే 'కథ' అన్నాడు యోగీశ్వరుడు. కళ్లు తెరిచారు మేధావులు. అరచేతిలో వెన్న ముద్దను ఉంచుకొని నెయ్యి కోసం వెదకాల్సిన శ్రమ వారికి తప్పింది. అలాంటి ఎందరో మహనీయులు చెప్పిన సత్యాలకు అనుసృజనలే ఈ 'చేత వెన్నముద్ద'లు!

## సరికొత్త శీర్షిక ప్రారంభం

స్వర్గం వాకిట్లో గంట మోగింది.

బంగారు తలుపులు తెరచుకున్నాయి.

భూలోకం నుంచి అప్పుడే వచ్చిన ఓ ఆత్మ కళ్లు నులుముకొంది. స్వర్గం లోని కాంతులు చూసి ఆశ్చ ర్యపోయింది.

''లోనికి రా'' అంటూ దేవదూత రెండు చేతులూ చాచి ఆహ్వానించాడు.

ఆత్మ సంతోషంగా స్వర్గప్రాకారాన్ని దాటి స్వర్ణ మయకాంతులు పరచు కొన్న పవిత్రమైన లోగిలి లోకి అడుగుపెట్టింది.

''నువ్వు మనిషిగా జీవించావు. మంచిపనులు చేశావు. అందుకే స్వర్గానికి వచ్చావు. కొన్నాళ్లు ఇక్కడ నివసించు. ఈ వైభవాల్ని అనుభవించు. సుగంధాల్ని శ్వాసిస్తూ, సౌందర్య సీమలో విహరించు. అనంతరం భూమ్మీద మరోసారి జన్మించి, మరో జన్మంటూలేని మహోన్నత జీవనం సాగించి, కడపటి శ్వాస తర్వాత కైవల్యపదానికి చేరుకో అంటూ దేవదూత అతిథి మందిరంలోకి ఆత్మను తీసుకువెళ్లాడు. ఆ మందిరానికి వెళ్తున్నదారిలో అనేక కార్యాలయాలున్నాయి. ఒక్కో కార్యాలయంలో ఊపిరిసలపనంత పనితో ఉక్కిరి బిక్కిరవుతున్న దేవగణాలు కనిపించాయి.

మొదటి కార్యాలయం మీద 'స్వీకృతి' అని రాసుంది.


''వీరంతా వేటిని స్వీకరిస్తున్నారు?'' ఆత్మ అడిగింది.

''విజ్ఞప్తుల్ని'' చెప్పాడు దేవదూత.

ఆత్మకి అర్థం కాలేదు. ఆ విషయం దేవదూతకి అర్థమైంది.

''భూ లోకంలోని మనుషులు 'ఇష్టకామ్యార్థ సిద్ధ్యర్థం' అని సంకల్పం చెప్పుకొని దేవుణ్ని ప్రార్థిస్తారు. పూజలూ, వ్రతాలూ చేస్తారు. లెక్కలేనన్ని మొక్కుబళ్లతో దేవుడికి అర్జీలు పెట్టుకుంటారు. వాటిన్నటినీ స్వీకరించి, మంచిచెడ్డలు పరిశీలించి, దేవుడి ముందుంచడం ఈ 'స్వీకృతి' విభాగం తాలూకు విధ్యుక్తధర్మం. అర్జీల సంఖ్య నానాటికీ పెరగడంతో ఈ విభాగంలోని దేవగణం రెప్పవెయ్యకుండా, నడుం వాల్చకుండా పని చేయాల్సి వస్తోంది'' అన్నాడు దేవదూత.

''ఆహా! అర్థమైంది'' అంటూ మరో విభాగం వైపు చూసింది ఆత్మ.



# ఆయనకి పనిలేదు

అక్కడ 'వితరణము' అని అక్షరాలు కనిపించాయి.

దాన్నిండా దేవతాగణం పెద్దపెద్ద బంగారు పాత్రల్ని ముందేసుకొని కూర్చొన్నారు. నవరత్నాలు పొదిగిన కుంచాలతో కాంతుల్ని కొలుస్తూ బంగారు పాత్రల్లోకి పోసి వాటికి పట్టువస్త్రాలతో వాసెన కట్లు కట్టి, నందనవన సరోవరంలోని రాయంచల ఈకల్ని అమృతంలో ముంచి, బంగారు పాత్రల మీద చిరునామాలు రాస్తున్నారు.

ఆత్మ అడిగేలోపల దేవదూత చెప్పాడు.

''స్వీకృతి విభాగం నుంచి వచ్చిన అర్జీలను దేవుడు ఆమోదించిన తర్వాత అవి 'వితరణ' విభాగానికి చేరుకొంటాయి. ఇక్కడి దేవగణం అర్జీల వారీగా భగవదనుగ్రహాన్ని మానవులకు పంపిస్తారు. ఆ కనిపిస్తున్న కాంతులే దేవుడి అనుగ్రహాలు. వాటిని లెక్కప్రకారం కుంచాలతో కొలిచి, బంగారుపాత్రల్లో నింపి అర్జీదారుల చిరునామాలకు పంపడంలో ఇక్కడి దేవగణానికి క్షణం కూడా తీరిక ఉండటం లేదు''.

''మనుషుల కోరికలు నెరవేర్చడానికి దేవుడూ, దేవతలూ ఇంతలా కష్ట పడుతున్నారా?'' తెరిచి నోరు ముయ్యకుండా నివ్వెరబోయింది ఆత్మ.

''ప్రతీ లోకానికీ ఓ ధర్మం ఉంటుంది. అదేపనిగా అడగడం మానవ ధర్మం. అలుపన్నది లేకుండా నెరవేర్చడం దేవుడి ధర్మం...'' నవ్వుతూ ఆత్మను నడిపించాడు దేవదూత.

ఇద్దరూ కొంతదూరం వెళ్లారు.

'స్వీకృతి', 'వితరణ' విభాగాలనుంచి అంతవరకు విపరీతంగా వెలువడుతున్న శబ్దాలు క్రమంగా సద్దు మణిగాయి. నిశ్శబ్దం గూడు కట్టుకొంది.

ఆత్మ, దేవదూతల అడుగుల చప్పుడు మినహాయిస్తే మరో సడి లేదు.

ఆత్మకి అనుమానం.

''ఎక్కడికి వెళ్తున్నాం... ఇంత నిశ్శబ్దంగా ఉంది?'' దేవదూత నడిగింది ఆత్మ.

''మరదే విచిత్రం... తినబోతూ రుచి అడిగినట్లుంది..'' నవ్వాడు దేవదూత.

గడ్డ కట్టిన వెన్నెల్ని పలకలుగా పేర్చిన ఆ దారి మలుపు తిరిగింది.

ఎదురుగా మరో విభాగం.

అందులో పని వారి అలికిడి లేదు. సందర్శకుల హడావిడీ లేదు.

విభాగంలో ఓ మూల ఓ ఉద్యోగి దిక్కుతోచని వాడిలాగా చూస్తున్నాడు.

ద్వారం దగ్గర - 'ఆదాన ప్రదానము' అని రాసి ఉంది.

''ఎవరాయిన? ఎవరికోసం ఎదురు చూస్తున్నాడు? ఆయనకి పనిలేదా? పనిలేనివాళ్లు స్వర్గంలో కూడా ఉన్నారా - లాంటి సందేహాలు నీలో అంకురించాయి. అవునా?'' అనడిగాడు దేవదూత.

ఆత్మ నవ్వింది. నవ్వుతూ తలూపింది.

కానీ దేవదూత నవ్వలేదు. బాధపడ్డాడు... బరువుగా నిట్టూర్చాడు. నిట్టూర్చి ఇలా అన్నాడు

''భూమ్మీద మనుషులు తమ కోర్కెలు తీర్చమంటూ దేవుడికి అర్జీల మీద అర్జీలు పంపిస్తారు. దేవుడు వాటిని కాదనడు. ఏ ఒక్కర్నీ నిరుత్సాహ పరచడు. వ్యక్తుల యోగ్యతల్ని అనుసరించి, తన అనుగ్రహకాంతుల్ని బంగారు పాత్రలో నింపించి, ప్రతీ చిరునామాకీ అందేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకొంటాడు. భగవదనుగ్రహాన్ని పొందిన మనిషి పద్ధతి ప్రకారం తిరుగు టపాలో ధన్యవాదాలు పంపించాలి. ఆర్ద్రమైన హృదయంలోంచి వెలువడే కృతజ్ఞతల్ని స్వీకరించడానికే ఈ 'ఆ దాన ప్రదాన' విభాగం ఏర్పాటయింది. కానీ అదిగో చూశావా ఆ ఉద్యోగి... పనిలేకుండా ఎలా ఖాళీగా కూర్చొన్నాడో! అయినా అతను ఆశావాదిలే! దైవానుగ్రహాన్ని నిరంతరం బంగారు పాత్రలతో పొందుతున్న మనుషుల్లో ఏ ఒక్కడైనా, ఏ ఒక్కమారైనా 'తండ్రీ నీకు కృతజ్ఞుణ్ణి' అని సానుకూలంగా స్పందించక పోతాడా? అని ఆ ఉద్యోగి దిక్కులు చూస్తున్నాడు. జాగ్రత్తగా గమనిస్తే అతని కళ్లలో పలచటి నీలినీడలు కనిపిస్తాయి. ఏ దిశలోనూ తిరుగుటపా జాడలు కానరాకపోవడంతో తన ఉద్యోగం ఎక్కడ ఊడు తుందోనని పాపం ఆ దేవగణం ఉద్యోగి భయం''.

దేవదూత చెప్పిన మాటలు విన్నాక ఆత్మగట్టిగా నిట్టూర్చింది.

'కృతజ్ఞత' - మానవ హృదయ భాషలో మరుగునపడ్డ ఆ మాట కోసం ఆత్మగాలిస్తోంది.

*

నవ్య పజిల్

# పదగారడి-2

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | | 2 | | 3 | * | 4 | | 5 |
| | * | | * | | * | | * | |
| 6 | | * | 7 | | | * | 8 | |
| * | * | 9 | * | | * | 10 | * | |
| * | 11 | | | * | 12 | | | * |
| 13 | * | | * | 14 | * | | * | * |
| 15 | | * | 16 | | | * | 17 | 18 |
| | * | 19 | * | | * | 20 | * | |
| 21 | | | * | 22 | | | | |

## ఆధారాలు

**అడ్డం**

1. పెళ్లైన మగాడు
4. ఆకాశగంగ
6. దూషణ.
7. ఇష్టము, ప్రేమ
8. డబుల్ 'రో'లు
11. ఈ కుటుంబీకులు, 'అంబా! నీ దయ' అని ఊరుకోలేదు. కష్ట పడి విశేష ధనవంతులయ్యారు.
12. కర్ణభూషలు.
15. సుగ్రీవుడి భార్య.
16. ఇది లేనిదే అరవవాడికి ముద్ద దిగదు.
17. బ్రహ్మవాహనము.
21. చెంబు.
22. దర్శన మొసగుట.

**నిలువు**

1. ఈ ఏడు ప్రకృతికి వ్యతిరేకం.
2. మంచు.
3. పుటుక్కు జరజర, -
4. వంక.
5. పూర్వకాలపు గ్రైండరు.
9. తల్లి మరిది.
10. ఇది వెళ్లినంతవేగంగా ఏ కారూ వెళ్లదు.
13. 'గోరుకేసి' మరోలా చూడండి. ఓ పిట్ట కనిపిస్తుంది.
14. పాండురాజు తల్లి.
18. స్త్రీ పురుషుల సరాగము. పాత సినిమా పాటల్లో ఎక్కువ వినిపిస్తుంది.
19. తాడు.
20. నిలువు 14 సోదరి

### పదగారడి -1 సమాధానాలు

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 వి | క | 2 లాం | గు | 3 డు | * | 4 అం | క | 5 ము |
| వ | * | స | * | పు | * | బు | * | కుం |
| 6 రం | గు | * | 7 రు | ధి | రం | * | 8 విం | దు |
| * | * | 9 క | * | అ | * | 10 సం | * | డె |
| * | 11 నొ | స | లు | * | 12 బ్రా | కె | ట్టు | * |
| 13 వి | * | బు | * | 14 స | * | ల | * | * |
| 15 శృం | గం | * | 16 కు | హ | నా | * | 17 మం | 18 క్ర |
| ఖ | * | 19 వా | * | వా | * | 20 పో | * | యు |
| 21 లం | ప | టం | * | 22 సం | ప్ర | దా | య | ము |

నిర్వహణ: ఆరెస్బీ